ENADU

13 JUN 2021

## అర్హులంతా టీకా వేయించుకోవాలి

**యానాం:** యానాం నియోజకవర్గంలో అర్హులైనవారందరికీ ఆగస్టు 15లోగా టీకాలు వేయడం ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిన నేపథ్యంలో కురసాంపేటలోని ప్రాథమిక పాఠశాలలో టీకా కేంద్రం ఏర్పాటుచేస్తున్నట్లు పరిపాలనాధికారి అమన్‌శర్మ తెలిపారు. 18 నుంచి 44 ఏళ్ల లోపువారికి కొవిడ్ టీకా వేస్తామని, ఆసక్తిగల స్థానికులు ఈ మేరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 45 ఏళ్ల నుంచి ఆ పైవారంతా సరాసరి వచ్చి టీకాలు వేయించుకోవచ్చన్నారు. శని, ఆదివారాల్లో వెంకటనగర్‌లో టీకా శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. మద్యం వ్యాపారులు, దుకాణాల్లో పనిచేసేవారు ఈ నెల 22లోగా టీకా వేయించుకోవాలని స్పష్టం చేశారు. 100 మంది స్థానికులు ఒకేచోట టీకా వేయించుకోలచుకుంటే నోడల్ అధికారి డాక్టర్ టి.రవిశంకర్‌ను సంప్రదించాలన్నారు.

## యానాంలో మూడు కేసుల నమోదు

**యానాం:** పుదుచ్చేరిలో ప్రమాణస్వీకారం చేసి 17 రోజుల తర్వాత ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ యానాం వచ్చిన సందర్భంగా శుక్రవారం చోటుచేసుకున్న కొవిడ్ లాక్‌డౌన్ నిబంధనలు ఉల్లంఘనలపై మూడు కేసులు నమోదుచేసినట్లు ఎస్పీ రాజశేఖర వెల్లట్ శనివారం తెలిపారు. సెక్షన్ 144 అమల్లోఉండగా ర్యాలీ నిర్వహించడం, పెద్దఎత్తున బాణసంచా కాల్చడం, గుంపులుగా జనాలు గుమిగూడడం వంటి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేశామన్నారు.

ANDHRA JYOTHI

13 JUN 2021

## 16న స్పీకర్ ప్రమాణ స్వీకారం

### ఆ రోజే మంత్రులు కూడా

యానాం, జూన్ 12: పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ ఎన్నికకు గవర్నర్ తమిళిసై ఆదేశాలతో అసెంబ్లీ కార్యదర్శి ఆర్.మునిసామి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల15వ తేదీ మధ్యాహ్నం వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 16న స్పీకర్ ఎంపిక అనంతరం ఉదయం 9.30గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తారు. తర్వాత మంత్రులు ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది.

**కుదిరిన పొత్తు:** ఫలితాలు వచ్చి నెల రోజులు అయింది. ఇప్పటి వరకు సీఎంగా రంగసామి ఒక్కరే ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్‌డీఏ (ఎన్ఆర్ కాంగ్రెస్, బీజేపీ) కూటమికి మెజార్టీ ఉన్నప్పటికీ మంత్రులు కేటాయింపు జరగలేదు. ఇటీవల జరిగిన చర్చల్లో మంత్రుల కేటాయింపులపై స్పష్టం వచ్చినట్లు తెలిసింది. ఎన్ఆర్‌ఎ కాంగ్రెస్‌కు ఆరు పదవులు (సీఎం, డిప్యూటీ స్పీకర్, మూడు మంత్రులు, ప్రభుత్వ విప్) కేటాయించారు. బీజేపీకి నాలుగు పదవులు (స్పీకర్, రెండు మంత్రులు, పార్లమెంట్ సెక్రటరీ) కేటాయించారు. అయితే వీటిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. స్పీకర్ పదవి బీజేపీ ఎమ్మెల్యే సెల్వంకు దక్కనుందని తెలిసింది.

## కొవిడ్ నిబంధనల ఉల్లంఘనపై కేసులు నమోదు

యానాం, జూన్ 12: కొవిడ్ నిబంధనల ఉల్లంఘనపై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా శుక్రవారం యానాం వచ్చిన ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్‌కు అభిమానులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా అభిమానులు కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించడం, బాణసంచా కాల్చడం, గుమిగూడటంతో కొంతమంది అభిమానులపై మూడు కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ రాజాశంకర్ వెల్లాట్ తెలిపారు.

SAKSHI

13 JUN 2021

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే అశోక్ పరామర్శ

**యానాం:** నియోజకవర్గ పరిధిలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరామర్శించారు. ఆయన శనివారం మృతుల కుటుంబ సభ్యుల ఇళ్లకు వెళ్లి ఓదార్చారు. కూనపురెడ్డి సతీష్, లంక రామారావు, విళ్ల వెంకట్రావు, పండు కృష్ణమూర్తి, రవికిరణ్, ధూళిపూడి సత్యనారాయణ, యాళ్ల సుబ్బారావు తదితరుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అర్హులైన పేద కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని పేర్కొన్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అశోక్

SAKSHI

13 JUN 2021

## యానాంలో ఎనిమిది..

యానాం: నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల్లో 8 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు జీజీహెచ్ డీడీ కె.సత్యనారాయణ శనివారం ప్రకటనలో తెలిపారు. బాధితులను జీజీహెచ్‌లోని కోవిడ్ వార్డులకు తరలించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు.

## 16న పుదుచ్చేరి అసెంబ్లీ తొలి సమావేశం

యానాం: పుదుచ్చేరి 15వ లెజిస్లేటివ్ అసెంబ్లీ తొలి సమావేశం ఈనెల 16వ తేదీ ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతుందని అసెంబ్లీ కార్యదర్శి మునిసామి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్జీ ఆదేశాల మేరకు అదే రోజు స్పీకర్ ఎన్నిక సైతం జరుగనుందని తెలిపారు.

PRAJA SAKTHI

13 JUN 2021

## పలువురి కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-యానాం

యానాం నియోజకవర్గంలో అయా గ్రామాల్లో ఇటివలే వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శనివారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాం ప్రజలకు కష్టకాలంలో అండగా ఉంటానని భరోసానిచ్చారు. కరోన కాలంలో తను ఇచ్చిన పిలుపునకు స్పందించి కరోన రోగులకు ధైర్యం చెప్పే

**యానాం :** కురసంపేట ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 14 తేది నుంచి శాశ్వత వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు యానాం పరిపాలనాధికారి అమన్‌శర్మ శనివారం తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ కేంద్రం వద్ద 18 నుంచి 44 సంవత్సరాల వారికి రోజుకి 200 మందికి వ్యాక్సిన్ వేస్తారని దీనికి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. 45 ఏళ్లకు పైబడిన వారు నేరుగా ఆయా కేంద్రాల వద్దకు వెళ్లి వ్యాక్సిన్ వేయించుకోవచ్చన్నారు. వేంకట్ నగర్‌లో ఆదివారం ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరం ఏర్పాటు చేసినట్లు అమన్ శర్మ తెలిపారు. ఈ శిబిరం ద్వారా వేంకట్ నగర్ లో 18 సంవత్సరలు దాటిన వారందరికీ వ్యాక్సిన్ వేయనున్నారు. కాగా యానం నియోజకవర్గంలోని ఏ ప్రాంతంలోనైనా కనీసం 100 మంది